తొలి సాహిత్య పరిశోధకుడు.. పారిభాషిక పదాలకు ఆద్యుడు

తెలంగాణ సాహిత్య పరిశోధకులు

తెలంగాణలో సాహిత్య చారిత్రక పరిశోధనకులు..
కొమర్రాజు వెంకట లక్ష్మణరావు, శేషాద్రి రమణ కవులు, మానవల్లి రామకృష్ణ కవి, ఆదిరాజు వీరభద్రరావు, సురవరం ప్రతాప రెడ్డి, బూర్గుల రామకృష్ణారావు, ఖండవల్లి లక్ష్మీరంజనం, బిరుదు రామరాజు

కొమర్రాజు వెంకట లక్ష్మణరావు

- ఇతని కాలం 1876-1923
- తెలంగాణలో సాహిత్య పరిశోధనకు శ్రీకారం చుట్టిన మొదటి వ్యక్తి.
- కృష్ణా జిల్లాలో జన్మించినప్పటికీ బాల్యం నల్లగొండ జిల్లాలోని భువనగిరి, దేవరకొండలో గడిచింది.
- ఇతను హైదరాబాద్‌ను కార్య క్షేత్రంగా చేసుకొని భాషోద్యమాన్ని ప్రారంభించారు.
- మునగాల జమీందారు రాజా నాయని వెంకటరంగారావు దగ్గర దివాన్‌గా పని చేశాడు.
- తదుపరి దేశాభివృద్ధికి భాషాభివృద్ధి ఒక సాధనమని గ్రహించి మునగాల రాజా నాయని వెంకట రంగారావు ప్రోత్సాహంతో రావిచెట్టు రంగారావు సహకారంతో 1901లో హైదరాబాద్‌లో శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయాన్ని స్థాపించాడు.
- శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం స్థాపనతో తెలంగాణలో సాహిత్య గ్రంథాల యోద్యమం ప్రారంభమైంది.

- 1905లో విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలిని స్థాపించాడు. దీని ద్వారా దేశ చరిత్రకు సంబంధించిన పరిశోధన గ్రంథాలను ప్రకటించాడు.
- 1912లో తెలుగులో ప్రథమంగా ప్రారంభించిన ఆంధ్ర విజ్ఞాన సర్వస్వముకు సంపాదకత్వం వహించి మూడు సంపుటాలు వెలువరించారు.

రచనలు..
- శివాజీ చరిత్ర, హిందూ మహాయుగం, మహమ్మదీయ మహాయుగం, హైందవ చక్రవర్తులు, లక్ష్మణరాయ వ్యాసావళి
- మహమ్మదీయ మహాయుగం గ్రంథంలో అక్కన్న మాదన్నల చరిత్రను వివరించారు.
- ఏకశిలా నగరం ఓరుగల్లే కాని ఒంటిమిట్ట కాదని చారిత్రకంగా నిరూపించాడు.
- తెలుగులో విజ్ఞాన సర్వస్వం నిర్మాణనికి నాంది పలికిన కొమర్రాజు అనేక పారిభాషిక పదాలను రూపొందించి సాహిత్య, భాషా పరిశోధకులకు మార్గదర్శకులయ్యారు.



- దూపాటి శేషాచార్యులు (1890-1940)
- దూపాటి వెంకటరమణాచార్యులు (1893-1963)
- శేషాద్రి రమణ కవులు హనుమకొండను కేంద్ర స్థానం చేసుకుని సాహిత్య పరిశోధన చేశారు.
- జయంతి రామయ్య పంతులు కోరికపై శేషాద్రి రమణకవులు తెలంగాణ అంతటా పర్యటించి అనేక తాళ ప్రతులను, శాసనాలను సేకరించి ఆంధ్రసాహిత్య పరిషత్‌కు చేర్చాడు.

శేషాద్రి రమణ కవులు

ప్రకటించిన శాసనాలు
- రామప్ప శాసనం, పాకాల శాసనం, కొలనుపాక శాసనం
- శేషాద్రి రమణ కవులు హనుమకొండలో సంస్కృతాంధ్ర పండితులుగా పని చేస్తూ చారిత్రక పరిశోధక మండలిని ఏర్పాటు చేసి 1931 లో విశాలాంధ్ర చారిత్రక సమ్మేళనం నిర్వహించాడు.
- నిర్మల్, కరీంనగర్ మొదలైన ప్రాంతాల్లో హైదరాబాద్ పురాతత్వశాఖలో దూపాటి వెంకటరమణాచార్యులు పని చేశారు.
- సురవరం ప్రతాపరెడ్డి సంకలనం చేసిన గోల్కొండ కవుల సంచికకు శేషాద్రి రమణ కవులు పూర్వ కవి పరిచయం సమకూర్చారు.
- రుద్రమదేవి గణపతి దేవుని కూతురుని, మల్లినాథసూరి, మల్లిఖార్జున పండితారాధ్యులు తెలంగాణావారని దూపాటి వెంకటరమణాచార్యులు నిరూపించారు.

శేషాద్రి రమణ కవుల రచనలు
- వసు చరిత్ర వ్యాఖ్య, ఆంధ్ర పద విధానం, రెడ్డికుల నిర్ణయ చంద్రిక, మేదిని హారావళి నిఘంటు వివరణం, ఆంధ్ర వీరులు.

మానవల్లి రామకృష్ణ కవి

- కాలం 1866-1957
- వనపర్తి సంస్థానం రాజా సవై రామేశ్వరరావు బహదూర్ ఆంతరంగిక కార్యదర్శిగా 10 సంవత్సరాలపాటు పని చేశాడు.
- వనపర్తిని కేంద్ర స్థానంగా చేసుకొని సాహిత్య పరిశోధన చేశాడు.
- ఇతను విస్మృత కవులు శీర్షికతో అనేక అముద్రిత గ్రంథాలను పరిష్కరించి వెలుగులోకి తెచ్చాడు.
- విస్మృత కవులు అనే గ్రంథంలో ప్రకటించిన గ్రంథాలు
- కుమార సంభవం, క్రీడాభిరామం, ప్రబంధ మణి భూషణం, నీతి శాస్త్ర ముక్తావళి, అనర్ఘ రాఘవం, పరతత్వ రసాయనం, త్రిపురాంత కోదాహరణం, శ్రీరంగ మహాత్మం.
- తాను సేకరించిన శాసనాలను Lythic Reco rds of Hyderabad State పేరుతో ప్రచురించాడు.
- తెలంగాణ సాహిత్య పరిశోధనకు విశేష కృషి చేసిన వనపర్తి పాలకులు నెలకొల్పిన బ్రహ్మ విద్యా విలాస ముద్రాక్షరశాల తెలంగాణలోనే ప్రాచీన ముద్రణ శాలగా ప్రసిద్ధి చెందింది.

ఆదిరాజు వీరభద్రరావు
- తెలంగాణలో జన్మించి తెలుగు భాషా సాహిత్యాల వికాసానికి విశేషంగా శ్రమించిన పరిశోధకుల్లో అగ్రగణ్యులు
- ఇతని కాలం 1890-1773
- ఖమ్మం జిల్లాలో జన్మించారు.
- శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం, విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి నిర్వహణలో కొమర్రాజు లక్ష్మణరావుకు సహాయకులుగా ఉన్నారు.
- ఖండవల్లి లక్ష్మీ రంజనం తలపెట్టిన సంగ్రమాంధ్ర విజ్ఞాన కోశానికి ప్రధాన సంపాదకుడై దాన్ని తీర్చిదిద్దాడు. ఈ విజ్ఞాన కోశంలో స్వయంగా 50 వ్యాసాలు రచించాడు.
- హైదరాబాద్ రేడియోలో తొలి ప్రసంగం చేశాడు.
- హైదరాబాద్ రేడియోలో ఆదిరాజు వీరభద్ర రావు ప్రసంగాలు సుమారు 150 ప్రసారమయ్యాయి.
- తెలంగాణ శాసనాలను వెలికితీసి తెలంగాణ చరిత్ర నిర్మాణానికి ఎంతో కృషి చేశాడు.

ప్రసిద్ధ కలం పేర్లు
- భావకవి రామ్మూర్తి, విశ్వామిత్ర, గద్వాల సిద్ధాంతి, అమృత కలశి, సంగ్రామ సింహా, చిత్రగుప్త, యుగపతి, హితపది తదితరాలు.

బూర్గుల రామకృష్ణారావు
- 1899లో మహబూబ్‌నగర్ జిల్లాలోని బూరుగల గ్రామంలో జన్మించి ఊరి పేరునే ఇంటి పేరుగా పెట్టుకున్నాడు.
- ఇంటి పేరు- పుల్లమరాజు
- ఇతను సాహిత్య రాజకీయాంగణ సార్వభౌములుగా ప్రసిద్ధి.

ముఖ్య రచనలు
- కర్మ కంకణం, బాలకృష్ణ, దున్నరా నా తండ్రి, కన్నె కన్నులు, దశాతార కీర్తనలు, భరతమాత.

మరణానంతరం ప్రచురించిన రచనలు
- తొలి చుక్క (1990), పుష్పాంజలి (1984), కవితామంజరీ (1992), నివేదన (1994).
- సూఫీ కవిగా పేరొందిన సర్మద్ రుబాయీలను సర్మద్ గీతాలుగా, తాత్విక కవి ఉమర్ ఖయ్యాం రుబాయీలను కూడా తెలుగులోకి అనువదించాడు.
- ఆంగ్లంలో రచించిన భావగీతాలు The Dre am of Poetess, other poems పేరిట అతని మరణానంతరం 1989లో ప్రచురితమయ్యాయి.
- కేరళ గవర్నర్‌గా ఉన్నప్పుడు బూర్గుల చేసిన ప్రసంగాలను Random Reflections పేరిట కేరళ రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించింది.
- డి.రామలింగం బూర్గుల జీవిత చరిత్రను రచించాడు.
- దాశరథి గాలిబ్ గీతాలకు బూర్గుల పీఠికను రాశాడు.
- పోలీసు చర్య తర్వాత ఏర్పడిన వెల్లోడి ప్రభుత్వంలో రెవన్యూ, విద్యా శాఖల మంత్రిగా పని చేశాడు.
- 1952లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున గెలిచి హైదరాబాద్ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయ్యాడు.
- 1956-60 మధ్య కేరళ, మధ్య ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా పని చేశాడు.
- 1962-66 మధ్య రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక.
- 1967, సెప్టెంబర్ 14న మరణించాడు.

ఖండవల్లి లక్ష్మీరంజనం
- ఇతని కాలం 1908-86

రచనలు
- ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహం, ఆంధ్రుల చరిత్ర-సంస్కృతి.
- ఆంధ్రుల చరిత్ర-సంస్కృతిని తన సోదరుడైన బాలేందు శేఖరంతో కలిసి రచించాడు.
- ఉస్మానియా యూనివర్సిటీలో తెలుగుశాఖకు అధ్యక్షుడై తెలుగు శాఖలో డాక్టరేట్ డిగ్రీకి అవకాశం కల్పించి ఎందరో పరిశోధకులను వెలుగులోకి తెచ్చాడు.

బిరుదురాజు రామరాజు
- జానపద సాహిత్యంపై పరిశోధన చేసి 1956లో ఉస్మానియా నుంచి మొదటి పీహెచ్‌డీ, డిగ్రీ పొందాడు.
- 'మరుగునపడిన మాణిక్యాలు, చరిత్రకెక్కని చరితార్థులు శీర్షికల కింద గోల్కొండ పత్రికలో ఎందరో అజ్ఞాత కవులను పరిచయం చేశాడు.

గ్రూప్స్ ప్రత్యేకం (తెలంగాణ చరిత్ర-సంస్కృతి)

సురవరం ప్రతాపరెడ్డి

- మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇటికలపాడులో 1896, మే 28న జన్మించాడు.
- తెలంగాణలో కవులు లేరన్న మాటకు చలించి పోయి ఆ అపప్రథను తొలగించడానికి సాహిత్య పరిశోధనకు పూనుకొన్న గొప్ప సాహితీవేత్త.
- తన సాహిత్య పరిశోధనలో తెలంగాణలో 354 మంది సంస్కృతాంధ్ర కవులను వెలికితీసి వారు రచించిన 237 సంస్కృత శ్లోకాలు, 1181 తెలుగు పద్యాలు సేకరించి వాటిని 1934లో గోల్కొండ కవుల సంచిక పేరుతో ప్రకటించాడు.

- గోల్కొండ కవుల సంచికలో హంసవీర సంభవం అనే శీర్షిక కింద స్వయంగా 25 పద్యాలను ప్రచురించాడు.
- ప్రప్రథమంగా తెలంగాణ ప్రజల సాంఘిక చరిత్రను రచించిన కీర్తిమూర్తి.

రచనలు
- కావ్య, పద్య ఖండికలు: హంసవీర సంభవం, మహమ్మద్ గజనీ, పద్మిని, దేశమాత, పరుసవేది.
- **నాటకాలు:** భక్తతుకారం, ఉచ్చల విషాదం
- కల్హణుని రాజ తరంగిణిలోని కథ ఆధారంగా 'ఉచ్చల విషాదం' అనే చారిత్రక నాటకాన్ని 1921లో రచించాడు. ఇది 1933లో ప్రచురితమైంది.
- పాండురంగ భక్తుడు తుకారం జీవితాన్ని నాటక రూపంలో మలచిన తొలి రచయిత సురవరం.
- **నవలలు:** ఆరె వీరులు, శుద్ధాంత కాంత.
- **పరిశోధనాత్మక గ్రంథాలు:** గోల్కొండ కవుల సంచిక, హిందువుల పండుగలు, గ్రామ జనదర్శణం, యువజన విజ్ఞానం, సంఘోద్ధరణం, లిపి సంస్కరణలు తదితరాలు.
- **రచించిన కథలు:** మొఘలాయి కథలు. వీటిని 1940లో అణా గ్రంథమాల ప్రచురించినది.
- సురవరం ప్రతాపరెడ్డి సంక్షిప్త స్వీయ చరిత్ర - స్వవిషయ సంగ్రహం.
- రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి కోరిక మేరకు పురాణాలు, ఇతిహాసాలు, శాస్త్రాలు పరిశీలించి తెలుగువారి పండుగల చరిత్రను 'హిందువుల పండగలు' పేరుతో రచించాడు.
- ప్రప్రథమంగా తెలుగు ప్రజల సాంఘిక చరిత్రను 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర' పేరుతో రచించాడు. ఈ గ్రంథానికి 1955లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.
- బౌద్ధ, జైన, రామాయణాలు, జాతక కథలు మొదలైనవి పరిశీలించి చారిత్రక దృష్టితో చేసిన పరిశోధనకు ప్రతిరూప గ్రంథమే 'రామాయణ విశేషములు'.
- 1940-41 మధ్య వెర్రి వెంగళప్ప, కవిలెకట్టలు శీర్షికల కింద మాస్య వ్యంగాత్మక మైన రచనలు చేశాడు.
- 1915లో ఆంగ్లంలో ప్రచురితమైన 'In Freedom Struggle' నవలను తెలుగులోకి అనువదించాడు. ఇదే సురవరం తొలి రచన.
- 1925, మే 10న గోల్కొండ పత్రికను ప్రారంభించాడు.
- 1951-52లో ప్రజావాణి పత్రికను నిర్వహించాడు.
- 1930లో ప్రథమ ఆంధ్రమహా సభకు అధ్యక్షత వహించాడు.
- 1952లో కాంగ్రెస్ పార్టీ తరపున వనపర్తి (మహబూబ్‌నగర్) ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు.
- 1953, ఆగస్టు 25న మరణించాడు.

- జాంబవతీ పరిణయం, శివరాత్రి మహాత్మ్యం కావ్యాలను పరిష్కరించి వాటికి పీఠికలను సమకూర్చాడు.

ఇతరులు
- రాచకొండ కవుల చరిత్రను తీరాల సత్యనారాయణ శర్మ పరిశోధించారు.
- మెదక్ మండల సాహిత్య చరిత్రను మల్యాల దేవీప్రసాద్ పరిశోధించారు.
- వరంగల్ జిల్లా కవుల చరిత్రను కోవెల సంపత్ కుమార్ అందించారు.

బీఎన్ శాస్త్రి
- తెలంగాణ ప్రసిద్ధ చరిత్రకారుడు.
- మూసీ పత్రికను స్థాపించాడు. నేటికీ వెలువడుతుంది.
- తెలంగాణ శాసనాలను వెలికితీయడమే కాకుండా నల్లగొండ జిల్లా సర్వస్వాన్ని రూపొందించాడు.
- తెలంగాణ సాహిత్య పరిశోధనకు చేయూతనిచ్చిన పత్రికలు
- తెనుగు, తెలుగుతల్లి, సుజాత, నీలగిరి, ప్రజావాణి, మీజాన్, విభూతి, శోభ, గోల్కొండ.

చేయూతనిచ్చిన సంస్థలు
- శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం, విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి, ఆంధ్ర సారస్వత పరిషత్, తెలంగాణ రచయితల సంఘం, విజ్ఞాన వర్ధిని పరిషత్తు, సాధన సమితి, దేశోద్ధారక గ్రంథమాల, అణా గ్రంథమాల.

జీవీఎస్ పబ్లికేషన్స్, హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

నిట్ వరంగల్‌లో...

వరంగల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 5
- **పోస్టులు:** లైబ్రరీ ట్రెయినీ
- **అర్హతలు:** కనీసం 55 శాతం మార్కులతో ఎంఎల్ఐఎస్సీ ఉత్తీర్ణత. బేసిక్ కంప్యూటర్ అప్లికేషన్స్ నాలెడ్జ్, ఇంగ్లిష్/హిందీ భాషల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 30
- **వెబ్‌సైట్:** https://nitw.ac.in

ఐడీబీఐలో..

ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐడీబీఐ)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 1000
- **పోస్టులు:** ఎగ్జిక్యూటివ్
- **అర్హతలు:** డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్/ఐటీ సంబంధిత అంశాల్లో ప్రావీణ్యం కలిగి ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 16
- **వెబ్‌సైట్:** https://www.idbibank.in

హాల్‌లో...

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 24
- **పోస్టులు:** సీఎంఎం ఇంజినీర్, మిడిల్ స్పెషలిస్ట్, జూనియర్ స్పెషలిస్ట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 29
- **వెబ్‌సైట్:** www.hal-india.co.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ ప్రత్యేకం : చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

హ్యూమనాయిడ్ రోబోను తొలిసారి ఉపయోగించిన బ్యాంక్?

రోబోటిక్స్

1. **రోబోటిక్స్‌లో భాగంగా ఉన్న ఇంజినీరింగ్ శాఖలు?**
   ఎ) Mechanical, Electrical
   బి) కంప్యూటర్
   సి) Genomics
   డి) ఎ, బి
2. Science, Technology, Enginee ring, Mathematics (STEM)**లలో రోబో టిక్స్‌ను ఇలా వినియోగిస్తున్నారు?**
   ఎ) Demonstrator
   బి) Receptionist
   సి) Teaching Aid
   డి) Care Taker
3. **కింది వాటిలో సరైన వాటిని గుర్తించండి.**
   1. రోబోట్ అనే పదాన్ని కారెల్ క్యాపెక్ ప్రయోగించాడు
   2. రోబో అనే పదాన్ని తను రచించిన 'RunAround' అనే నాటకంలో ప్రయోగించాడు
   3. రోబోటా (శ్రామికుడు) అనే స్లావిక్ పదం నుంచి రోబోట్ అనే పదం ఆవిర్భవించింది
   ఎ) 1, 2 బి) 2, 3
   సి) 1, 3 డి) పైవన్నీ
4. **రోబోటిక్ నియమాలను ప్రతిపాదించింది?**
   ఎ) కారెల్ క్యాపెక్
   బి) ఐజాక్ అసిమోవ్
   సి) నార్బర్ట్ వీనర్
   డి) ఎ, బి
5. **రోబోటిక్ నియమాల గురించి సరైన వాటిని గుర్తించండి.**
   1. ఈ నియమాలను 'RunAround' అనే చిన్న కథలో పరిచయం చేశారు
   2. 'Run Around'ను కారెల్ క్యాపెక్ రచించాడు
   3. వీటిని 'Handbook of Robotics' లో ప్రచురించారు
   ఎ) 1, 2, 3 బి) 1, 2
   సి) 2, 3 డి) 1, 3
6. **బోరిస్ అనేది?**
   ఎ) డిష్ వాషర్‌ను లోడ్ చేస్తుంది
   బి) రకరకాల ముఖకవళికలను ప్రదర్శిస్తుంది
   సి) Manipulate Objects
   డి) అతిథులను ఆహ్వానిస్తుంది
7. **సోమబార్‌ను ఏ పనుల్లో వినియోగిస్తారు?**
   ఎ) వంటింటి పనులు
   బి) పాత్రలు కడగడానికి
   సి) పచ్చికను కోసే యంత్రంగా
   డి) కొలనును శుభ్రం చేయడానికి
8. **రోబోట్‌కు సంబంధించి Actuation అనేది?**
   ఎ) విద్యుత్ సరఫరా బి) కండరం
   సి) సెన్సార్
   డి) స్పర్శ సాంకేతికత
9. **యురోపియన్ యూనియన్ వారి Seventh Frame Work Projectలో భాగంగా రూపొందించిన క్లౌడ్ రోబోటిక్స్‌ను గుర్తించండి.**
   ఎ) Know Rob బి) Robo Earth
   సి) Robo Brain డి) Rapyuta
10. **రోబోట్‌లను అంతర్జాలంతో అనుసంధానించే సేవలను అందించేది?**
   ఎ) ROS బి) COALAS
   సి) My Robots డి) Robo Earth
11. **గ్లాడియేటర్ అనే కీలక మానవరహిత భూతల వాహనాన్ని రూపొందించింది?**
   ఎ) జపాన్ బి) అమెరికా
   సి) చైనా డి) ఇజ్రాయెల్



గ్రూప్స్ ప్రత్యేకం సైన్స్ అండ్ టెక్నాలజీ

12. **కింది వాటిలో దక్షకు సంబంధించి సరైనది గుర్తించండి.**
   1. దీన్ని ప్రమాదకరమైన వస్తువులను గుర్తించడానికి, నాశనం చేయడానికి రూపొందించారు
   2. దీన్ని భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ రూపొందించింది
   ఎ) 1 బి) 2
   సి) 1, 2 డి) పైవేవీ కావు
13. **మానవులను పోలి ఉండే హ్యూమనాయిడ్ రోబోలను తయారు చేయడానికి అమెరికా చేపట్టిన ప్రాజెక్ట్?**
   ఎ) రాప్యుటా బి) రోబోనాట్
   సి) నానో రోబ్ డి) TALON
14. **కింది వాటిలో కీటకాల వంటి కదలికలను (లేదా) చలనాన్ని ప్రదర్శించేది?**
   ఎ) ట్యూనా బి) హెక్సాపాడ్
   సి) వైమాస్ డి) పెంగ్విన్
15. TOPIO **అనేది?**
   ఎ) హ్యూమనాయిడ్ రోబోట్
   బి) సర్జికల్ రోబోట్
   సి) వంటింటి రోబో
   డి) స్కేటింగ్ రోబో

16. జతపరచండి.	
ఎ. యూనిమేట్	1. ఆసుపత్రుల్లో పనిచేసే రోబో
బి. ఫామ్యులస్	2. మొదటి ప్రోగ్రామబుల్ రోబో
సి. PUMA	3. మొదటి పారిశ్రామిక రోబోట్
డి. HOSPI	4. Programmable Manipulation Arm
ఎ) ఎ-3, బి-2, సి-4, డి-1	బి) ఎ-2, బి-3, సి-4, డి-1
సి) ఎ-2, బి-3, సి-1, డి-4	డి) ఎ-2, బి-4, సి-3, డి-1
17. జతపరచండి.	
ఎ. Know Rob	1. Robo Earth ఆధారంగా రూపొందించిన క్లౌడ్ ఆధారిత Frame Work
బి. Robo Brain	2. Knowledge Processing System
సి. Rapyuta	3. దివ్యాంగుల కోసం ఉద్దేశించిన నూతన పరిజ్ఞానం
డి. COALAS	4. అధిక పరిమాణం కలిగిన గణన వ్యవస్థ
ఎ) ఎ-2, బి-4, సి-1, డి-3	బి) ఎ-2, బి-4, సి-3, డి-1
సి) ఎ-2, బి-1, సి-4, డి-3	డి) ఎ-2, బి-1, సి-3, డి-4
18. జతపరచండి.	
ఎ. Hexapod	1. పడవ వంటి రోబో
బి. i splash-1	2. కీటకం వంటి రోబో
సి. Plen	3. పూర్తిగా చేపను పోలిన రోబో
డి. Vaimos	4. స్కేటింగ్ రోబో
ఎ) ఎ-2, బి-3, సి-1, డి-4	బి) ఎ-2, బి-1, సి-3, డి-4
సి) ఎ-2, బి-3, సి-4, డి-1	డి) ఎ-1, బి-2, సి-3, డి-4

19. **డావిన్సి అనే సర్జికల్ రోబోను రూపొందించింది?**
   ఎ) ఇజ్రాయెల్ బి) రష్యా
   సి) జపాన్ డి) అమెరికా
20. **కింది వాటిలో స్వయంగా శుభ్రపరిచే రోబో?**
   ఎ) Swiffer బి) ZEUS
   సి) Cat Litter Robot
   డి) Da Vinci
21. **కింది వాటిలో గృహ అవసరాలకు వినియోగించని రోబో?**
   ఎ) Dressman
   బి) Somabar
   సి) Cat Little Robot
   డి) HOSPI
22. **విక్టర్ షీన్‌మాన్ చేత రూపొందించిన యూనివర్సల్ ప్రోగ్రామబుల్ మానిప్యులేషన్ ఆర్మ్ (Programmable Universal Manipulation Arm).**
   ఎ) HOSPI బి) PUMA
   సి) IRB6 డి) Famulus
23. **మొదటి Digitally Operated and Programmable రోబో?**
   ఎ) Unimate బి) IRB6
   సి) PUMA డి) Famulus
24. **యూనిమేట్‌ను రూపొందించింది?**
   ఎ) జార్జ్ డివోల్
   బి) జోసఫ్ ఎంజెల్ బెర్గర్
   సి) ఎ, బి
   డి) విక్టర్ షీన్‌మన్
25. **రోబోటిక్ నియమాలను పొందు పరచబడింది?**
   ఎ) Runaroud
   బి) Liar
   సి) Handbook of Robotics
   డి) RUR
26. **రోబోట్స్ తయారీకి అవసరమైన ప్రాథమిక సూత్రాలను రూపొందించింది?**
   ఎ) నార్బర్ట్ వీనర్
   బి) కారెల్ క్యాపెక్
   సి) ఐజాక్ అసిమోవ్
   డి) విక్టర్ షీన్‌మన్
27. **యూనిమేట్ అనేది?**
   ఎ) మొదటి పారిశ్రామిక రోబో
   బి) మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబో
   సి) die casting machine
   డి) Universal Manipulation Arm
28. **HOSPI అనేది?**
   ఎ) రిమోట్ ద్వారా నియంత్రించే క్రేన్
   బి) ఆసుపత్రుల్లో కొరియర్
   సి) పరిసరాలను శుభ్రపరిచే రోబో
   డి) వెల్డింగ్ చేసే రోబో
29. **కింది వాటిలో వంటింటి పనుల్లో వినియోగించే రోబో?**
   ఎ) SOMABAR
   బి) SWIFFER
   సి) DRESSMAN
   డి) DA VINCI
30. Smart Hand **అనేది?**
   ఎ) కృత్రిమ రోబో చేయి
   బి) స్కేటింగ్ రోబో
   సి) రొట్టెలు చేయగల రోబో
   డి) బి, సి
31. **రోబోల్లో End Effector లుగా పరిగణించేవి?**
   ఎ) Vision
   బి) Manipulator
   సి) Hand డి) Arm
32. Vaimos **అనేది?**
   ఎ) నీటిపై ప్రయాణించే రోబో
   బి) ఆరు కాళ్లు కలిగిన కీటకం వంటి రోబో
   సి) రోబోటిక్ ప్లాట్‌ఫాం
   డి) ట్రాక్డ్ రోబోట్
33. **కింది వాటిలో ఉభయచర రోబో?**
   ఎ) i Splash-1
   బి) ACM-R5
   సి) Hexapod
   డి) Vaimos
34. **కింది వాటిలో పాము వలె చలించే రోబో?**
   ఎ) Plen బి) ACM R5
   సి) Hexapod డి) Ball IP
35. **మార్క్‌బోట్ అనే మిలిటరీ రోబోలను రూపొందించింది?**
   ఎ) అమెరికా బి) జపాన్
   సి) ఇజ్రాయెల్ డి) భారత్
36. **హెక్సాపాడ్ అనేది?**
   ఎ) మానవరహిత వైమానిక వాహనం
   బి) కీటకాన్ని పోలిన రోబో
   సి) మొదటి రోబోటిక్ ప్లాట్‌ఫాం
   డి) చేపను పోలి ఉండే రోబో
37. Robonaut**ను అభివృద్ధి చేసింది?**
   ఎ) NASA, అమెరికా
   బి) హోండా
   సి) టొయోటా
   డి) సుజుకీ
38. Daksh **అనే హానికర పదార్థాలను గుర్తించి నాశనం చేసే రోబోను అభివృద్ధి చేసింది?**
   ఎ) భారత్ బి) అమెరికా
   సి) జపాన్ డి) చైనా
39. **హ్యూమనాయిడ్ రోబోను తొలిసారి ఉపయోగించిన బ్యాంక్?**
   ఎ) ICICI బి) HDFC
   సి) Axis డి) Yes Bank
40. **కింది వాటిలో పింగ్‌పాంగ్ ఆడగల హ్యూమనాయిడ్ రోబో?**
   ఎ) TOPIO బి) Nao
   సి) Enon డి) Nikola
41. **పాట పాడగల సామర్థ్యం కలిగిన మొదటి ఆండ్రాయిడ్?**
   ఎ) Eve R-2
   బి) Actroid
   సి) DEROI
   డి) Telenoid R1
42. **కింది వాటిలో పూర్తిస్థాయిలో మానవుడిలా నడిచే రోబో?**
   ఎ) Albert Hubo
   బి) I
   సి) Gynoid డి) Actroid

జవాబులు

1.డి	2.సి	3.బి	4.బి
5.డి	6.ఎ	7.ఎ	8.బి
9.బి	10.సి	11.బి	12.సి
13.బి	14.బి	15.ఎ	16.బి
17.ఎ	18.సి	19.డి	20.సి
21.డి	22.బి	23.ఎ	24.సి
25.సి	26.ఎ	27.బి	28.బి
29.ఎ	30.ఎ	31.సి	32.ఎ
33.బి	34.బి	35.ఎ	36.బి
37.ఎ	38.ఎ	39.బి	40.ఎ
41.ఎ	42.ఎ		

తెలుగు అకాడమీ సౌజన్యంతో